కావలెను

కమీషన్ మీదగాని రు 300/-లు మొదలు రు 800/-ల వరకు జీతముమీద గాని యు ఎస్ ఏ ఫ్రాంచైజీ కలమలకు ఏజంట్లు కావలెను జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను Imperial Trading Co., Sadar Bazar, Delhi



HOMER

ఎంక్వయిరీలు కోరుచున్నవి

మహాటేర్ అండ్ కంపెనీ,
182, గెయ్‌వాడి గిర్గాం
బొంబాయి 4 Tel Howerpen

కథానాయకత్వం

ఉన్నతాశయాలు

జగన్నాథరావు భోజనముచేసి ఆఫీసుకు బయలుదేరాడు సరోజిని చంద్రవంకలా నోరుపెట్టి మద్దుగా చిన్నపిల్లలా 'సాయంకాలము ఆరగంటల వరకూ ఈ ఇంటిలో నే నొక్కత్తెనూ ఉండలేను బాబూ' అంది గోముచేస్తూ 'పోనీ ఆఫీసుకు వస్తాకేమిటి' అన్నాడు పగలబడి నవ్వుతూ 'ఆఫీసుకు వచ్చేట్టయితే అలా అనే అవరు అని మొగం మల్లెమొగ్గలా ముడిచిందిజగన్నాథ్—'పోనీ' మూడు గంటలకు టఫిన్ తీసుకోవటానికి రానా ఏమిటి'అన్నాడామె చెక్కులనిమురుతూ కళ్ళలో కళ్ళుపెట్టి 'నిజంగానా' అంది ఎంతోఔత్సుకతతో 'ఆ కానీ ఆ కాస్సేపటిలో నీ ఒంటరితనం తీరిపోతుందా ఏమిటి' అని నవ్వుతూ ప్రశ్నించినట్టుగా ముద్దు పెట్టుకున్నాడు 'పోనీ రావడం మానెయ్యండి నేను నమ్మంటే వస్తారా ఏమిటి? ఇంతకీ మీ రేగా వస్తానంది త్రివ్వుకోవడమూమీరే, పూడ్చుకోవడమూ మీరే,అంది 'అరే పైచుచాలా అయింది నేనికపోతా మూడు నాలుగుగంటల మధ్య వస్తా ఏమి పెడతవో చూసానుగా, అంటూ సమ్మంలోకి వెళ్ళిపోయాడు ఆమె అత్తని వినకాలే, విరిసిన మల్లెపూవులా నవ్వుతూ నడిచి వెళ్ళింది అతను వెళ్ళిపోయాడు ఆమె తలుపులు తగ్గఱగా వేసి ఇంట్లోనికి వచ్చివేసింది సరోజినికి గంటలుగడవటం కష్టమయింది ఘహారం ఏమి వయ్యాలో కాస్సేపాలోచించింది చేయవలసినవాటిని రెండింటికి ఆరంభించాలని నిర్ణయించుకుంది తను భోజనము చేసింది మనచిత్రతీసి ప్రవరాఖ్యుని 'మిన్నులు పడ్డవోట' విడిచి ఇక చదవటం విరమించుకుంది అనాటి దిన పత్రికలో వ్రాసిఉన్న శీర్షికలు—ఆంధ్రరాష్ట్రం వస్తుంది, చెన్నపట్నాన్ని కట్టుంగా యిస్తే, ఆట్లాంటిక్ ఒడంబడికతో యుద్ధం ముంచుకొచ్చినట్లే, విచిత్రమైన శిశువు పుట్టింది, నెహ్రూ పిల్లలతో రేడియోలో ఆడుకుంటున్నాడు, మద్రాసులో మంత్రులు ఐకమత్యంకోసం ప్రయత్నిస్తున్నారు పట్టపగలే దొంగతనం జరిగింది, రేడియో ప్రోగ్రాములు, వాతావరణంచదివి పేపరు పారేసింది ఉక్కగా ఉంటే చీరమార్చి పల్చనిచీర కట్టింది జాకెట్టుతీసేసి బాడీఒక్కటే ఉంచుకుంది అప్పటికే ఉడకబెడుతూవుంటే విసనకర్ర తీసి విసురుకుంది మంచంమీద వ్రాలి పడుకుంది వెళ్ళాలిగాలి కొడుతూవుంటే వీధివైపు కిటికీ చూసి వేసింది విసనకర్ర మీద నీళ్ళచల్లి విసురుకుంది చల్లగా ఆ నీటితుంపరులు పడుతూవుంటే హాయిగా నిద్రపోయింది. కాని మాయదారి ఉక్క ఎంతసేపు నిద్రపోనిస్తుంది? ఆమె ఒంటినిండా నెమ్మటబు పోసినవి ఆ ఉక్కపోతలో గాలిశోసము ఇటునుంచి అటు కదలి విసనకర్రతోసము చేయాలాని అది అంటకపోగా కళ్లు తెరచిచూచేసరికి గడియారం మూడు-అయిదు నిమిషాలు చూపింది గభాలున ఆమె మంచంమీదనుంచి లేవబోయేసరికి వీధితలుపు చప్పున తెరచుకొని ఒక మనిషి ప్రవేశముతో చప్పున మూసుకపోయింది

ఎవరా మనిషి?

'బుష్‌కోటులో, మడత నలగనిచక్కని ఫేంటులో, బూటులో పొడుగ్గా నిలుచున్న ఆ ఎఱ్ఱని యువకుడు—నల్లని కళ్ళద్దాలతో, అంతకన్నా నల్లని వకీల్ జుట్టుతో ఎవరతను?

ఆమె ఏదో మాట్లాడబోయింది 'వారు లేరు' అనబోయి ఆమె పెదవులు అనకుండానే అటా, చలించి ఊరుకున్నాయి

ఆతను తలుపు గడియ వేస్తున్నాడు ఆమె గుండెలు శిథిలమైపోయాయి ఆమె బిక్కచచ్చిపోయినది ఆమె కనులు తిరిగినవి

ఆ,వచ్చినమనిషి 'మీరేమీ భయపడకండి' అన్నాడు

అలాగని ఆమెవైపు మామూలు చూపులతో చూచి, 'మీరు గట్టిగా మాట్లాడటానికిమాత్రం ప్రయత్నించకండి' ఇకనా బారినుండి మీరేమాత్రమూ తప్పించుకోలేరు అంచాత మీబగ్గర వున్న వస్తువులు త్వరగా ఇలా పారియ్యండి అదిగో మీరేదో ఊహిస్తున్నట్టున్నారు మీరు గొడవచేస్తే అంతా వచ్చి నన్ను పట్టుకుంటారని కాబోలు పరిగ్గా చూడండి నన్ను నన్నెవ్వరూ దొంగనుకోరు అంతే కాదు మీ శీలాల్ని శంకిస్తారు కూడ అందుకనే, నేను ఎవ్వరూచూడకుండా, జాగ్రత్తగా ఈ ఇంట్లో ప్రవేశించాను మీరా వస్తువులు ఇచ్చేస్తే త్వరగా వెళ్లిపోతాను 'పట్టపగలు వస్తువు తెలాపోయాయ'ని ఎవరైనాఅడుగుతారని మీకు బెంగగా ఉందికదూ అందుకు నేను వెళ్లిపోయేటప్పుడు మిమ్మల్ని బంధించివెళ్లిపోతాను, ఇక పొరపాటునగూడదోగ ఎలాగుంటాడనని? మీవా ళ్లడిగినప్పుడు నే నెలాగున్నానో అలాగే మరచిపోయి వర్ణించేరుగాక అలా చేశారంటే మిమ్మల్ని ఎవ్వరూ నమ్మరు ఒకవేళ మీ ఆయన అనుమానస్థుడైతే మిమ్మల్ని తిప్పక అపార్థం చేసుకుంటాడు అంచేత మీరు దొంగలా ఉంటాడని, అడిగినప్పుడు, నల్లగా, పొట్టిగా, స్థూలకపు ఎచ్చుల మొగంతో భయంకరమైన నేత్రాలతో ఉన్నాడని చెప్పండి వస్తువు లివ్వకపోతే చంపేసానని బెదిరించి, మిమ్మల్ని వెంటనే కట్టివేసి కత్తి చూపించి గట్టిగా మాట్లాడకుండా ఉండేందుకు నోరు కట్టేసి వస్తువులు తీసుకొని పారిపోయాడని చెప్పండి. మీ కప్పుడే అపాయమూ రాదు ఊ ఇంక అలస్యంచేయక ఆ వస్తువులు ఇచ్చివేయండి. మీ రీరోజు పత్రికల్లో సరిగ్గా ఈ విషయాలే 'పట్టపగలే దొంగతనం' అన్న శీర్షికక్రిందచదివిఉంటారు అంచాత మీరొక్కరేనని ఇదయిపోవలసిన అవసరం లేదు

'గట్టిగా అరిస్తే నావద్ద ఉండే కత్తి, పిస్తోలు ఇత్యాది ఆయుధాల సాక్ష్యంతో నేను పట్టుబడవచ్చని ఊహిస్తున్నారేమో నావద్ద అలాంటి వేమీలేవు నావద్దఉత్తరు పరిమళాలు మాత్రం గుబాళిస్తున్నాయి

'ఒక్కసారిగా మీకావంటిమీది వస్తువులుతీసి ఇవ్వడం కష్టంగానే ఉంటుంది కాని ఇవ్వకపోతే మాత్రం తప్పదని అనుకోకండి ఇక ఏమాత్రం ఆలస్యంచేయక అవి అక్కడ పెట్టండి అని నాచేతులతో తీసే పరిస్థితి మాత్రం తెచ్చిపెటుకోకండి ఈ దేశంలో నివసించేందుకు గలుచెందే విసువల కొంతో తెలువ వస్తేనే గాని వారూ, ఈ దేశం ఎప్పుడూ ఈ ప్రపంచకంలో వెనుకబడే ఉంటారు ఈ అడవాళ్లు బంగారాన్నంతా తనువద్ద కుదువ ఉంచుకుని, ప్రజాశ్రేయస్సును పాటించక, తమునూతమ సంతతినీ శాశ్వతంగా నాశవంచేసుకుంటున్నారు ఇలా, ఇంతింతలేసి బంగారపు నిధులు మీ పెడల్లో మూలగుతుండడంవల్ల ఏమీ లాభం లేదు వాటితో యంత్రసామగ్రి సంపాదించి మన దేశాన్ని పారిశ్రామికంగా మాంచి ఉన్నతస్థితికి తీసుకరావాలి వివిధశాస్త్రాలను చదవటానికి మనవాళ్ళను పరదేశాలు పంపాలి ఎన్నో ప్రాజెక్టులు కట్టాలి ఆటంబాంబు తాతిత్తి మనమే కనిపెట్టాలి ప్రపంచకంలో మనల్ని మించినవాళ్లింక ఎవ్వరూ ఉండటానికి వీల్లేకుండా చెయ్యాలి ఇన్నీ జరిగాలంటే మరి ధనం కావాలి వటి కాగితాల కట్టలు పకిస్తాయని తలచకండి ఎంత వెండి బంగారాలుంటే అంత తొందరగా మన పని సాగించుకోవచ్చు ఆదిగో మీరు ఆలస్యం చేస్తున్నారు ఇంక ఇచ్చేయ్యకతప్పదు ఈ క్షణం ఎవరైనా వస్తారని మీరు ఎదురు చూస్తున్నారేమో అలా వచ్చినా నేను తప్పించుకోగలను ఇంతకేమీ ఆయన స్థాయంకాలము ఆరగంటలకు కాని రాడు అయినా నేను తొందరగా పోవాలి. చేయవలసిన కార్యక్రమము బోలెడంత ఉంది మీరు ఇక ఆలస్యం చేయకండి ఇలా దొంగతనంగా అడగటం గుర్తించి మీరు నన్ను తక్కువగా చూడకండి దేశములో నిజాయితీ చచ్చిపోయింది ఇలాంటి ఉన్నతాశయాలతో పనిచేస్తున్నాను సోదరుల్లారా దయచేసి చందా లివ్వండి అంటే ఒక్క దమ్మిడీ రాలదు కాని మంత్రిగారు ఈవూరు వచ్చారంటే వారి స్వంత ఖర్చులకు మనీపర్సు బహుమతులుగా ధార్లుతాయి మరి అందుకనే ఇట్టి పని చేయవలసి వస్తుంది మీరందుకనే మీరు మీ ధర్మాన్ని నిర్వర్తించవలసిందిగా కోరుతున్నాను మీ ఆ వస్తువులు ఎప్పుడు దేశానికి సేవచేస్తామా అని ఆతురత చెందుతున్నాయి మీ మెడలో బానిసలుగా ఉండటానికి అసహ్యించుకుంటున్నాయి వాటిని విచ్చలవిడిగా వదిలెయ్యండి అని దేశాని కెంత సేవ చెయ్యగలవో మీకే తెలుస్తుంది వాటిలో ఎట్టి శక్తి నిద్రావస్థలో ఉండిపోయిందో మీకే గోచరిస్తుంది అని అతను అంటూ ఉండగా

ఇంకేలో తలుపుచప్పుడయింది

'అరే! ఎవరో వస్తున్నారు, ఎంత పని జరిగింది పరే మరేమీ ఫరవాలేదు' అని అనుకుంటూ ఆయనపడు గబాలున తలుపు తీసి—

'అబ్బా! ఈ ఊళ్ళో ఎలాంటి ఆడవాళ్లున్నారు 'అని జగన్నాథరావు లోనికి రాగానే, 'ఛీ ఛీ ఇంత చండాలపు ఊరను నే నెక్కడా చూడలేదు కథిలో వెళ్లిపోయేవాళ్లని పనిమీదుగా పిలవడం తలుపు బంధించడం ఇంత నీచస్థితికి ఈ ఊరు వస్తుందని నేనెప్పుడూ అనుకోలేదు. ఎమండీ, మీరో ముసలమ్మనైనా ఈ ఇంట్లో ఉంచుకొని ఉంటే—మీఆడవాళ్లకు ఇలాంటి బుద్ధులు పుట్టి ఉండవు అందుకనే మనవాళ్లు ఆడవాళ్ళను ఒంటరిగా విడచిపెట్టద్దన్నారు వాళ్ళబుద్ధులు విపరీతాలు. వాళ్ళకి ఇది తప్పు, ఇది ఒప్పు అనేవి తట్టవు ఇంత విశాల హృదయము గలవారీ ప్రపంచకంలో ఒక్క ఆడవాళ్ళే! నిజంగా మీరు రావడంవల్ల బ్రతికిపోయాను ఆడది, దేనికైనా తెగిస్తుంది అసలు మగవాని చేతిలో ఏ శక్తి ఉందండీ నెగ్గడానికి ఆమెకు మీరంటే చాలా భయంలా కనిపిస్తుంది ఒకవేళ ఆమెకిది గ్రాత్తేమో! ఏది ఏమైనా ఆమెను సరిగా కాపాడుకోవలసిన బాధ్యత పూర్తిగా మీమీదఉంది ఇక నే వెళ్తాను ఆమె ఇక ఇప్పుడు మీతో ఏమీ మాట్లాడదులెండి ఇంతకీ ఆ భగవంతుని దయవల్ల ఇట్టి పాపకార్యము జరుగలేదు 'కలంచుసే ఎతుల మాయల్ ధీరచిత్తంబులన్' అని నిజంగా కలలో కూడ అనుకోని సంఘటన ఇది ఆవాడు ప్రవరాఖ్యునికి ఉన్నశక్తి తిరిగి ఈవాడు ఇట్టి సమయంలో, ప్రసాదించి రక్షించినందుకు భగవంతునికి నే నెంతయు కృతజ్ఞుణ్ణి ఇంతకీ మీరామెను ఏమైనా చేశారుగాక బహుశా ఈ జీవనలో ఆమె చిత్తం కొంచెం స్వాధీనం తప్పిందేమో ప్రప్రథమముననే ఇలా బయటపడిపోయిన ఆమె ప్రణయ రహస్యం మొదట్లోనే విషవృక్షాన్ని త్రుళ్ళతో పీకివేసినట్లయింది ఇకామె ఇలాంటి పనులు చస్తే చెయ్యగూ అంటూ, ఆతను పోబోతూవుంటే, జగన్నాథరావు ఆతనివైపు ఆశ్చర్యంతో చూశాడు చూసి, 'ఎమిటి! మాసరోజిని అంతపని చేసిందా? నేను నమ్మను నిజం తెల్పుకోకుండా నేను మిమ్మల్ని విడుదల అమెతేతనే ప్పించండి ఇంతపని చేసినట్టు నేను తప్పక తుమిస్తాను అమె నోటివెంట పలికించండి ఎంతఘోరం! నా సరోజిని ఇలా చెయ్యదు చెప్పు సరోజిని నీవితన్ని పిలిచానా?

సరోజిని నిద్రలేచిన తరువాత, ఎలా నిలబడిందో అప్పటినుంచీ అలాగే కొయ్యబారిపోయి ఉంది ఆమె తన భర్తవచ్చిన తరువాత ఆమాత్రంకూడ నిలబడి ఉండలేకపోయింది అంతకు ముందే ఆమె కనులవెంట కారిన నీళ్లు చారికలు కట్టినవి ఇక ఈమాటలు వినగానే ఆమె ప్రాణములుపట్టుత్వరు తప్పి ఆమెనుండి జారిపోయినట్లయినది ఆమె ఒక్కసారి మద్దగా కూలిపోయినది గబగబా, జగన్నాథరావు సరోజిని ముఖ మీద నీళు, దగ్గఱలోనే ఉంటే అని చలి, ఆ వచ్చిన పెద్దమనిషిని 'ఇలా రండీ చచ్చిపోయినట్లుంది' అని పిలచి 'ఆయ్యో నా సరోజిని నిజం చెప్పకుండానే చనిపోయింది కాదు పాపిష్టి సరోజిని చచ్చిపోయింది అరే కదల్తాంది చచ్చిపోలేదు అబ్బ! ఈ హృదయంలో అసలు ఏమూలైనా అనుమానపు రేఖలసేవి అణిగి ఉంటే అని నేటితో రూపుమాసినట్టే నిజంగా మీరు మహానుభావులండీ! మీ మూలాన నా సరోజిని సరియైనదని ఇవ్వాళ రూఢి అయింది ఇక మీకు నిలువు దోపిడీ ఇచ్చుతున్నా కష్టం ఉండదు అసలు మీరు ఈ ఇంటిలోకి ప్రవేశించినప్పుడు, మిమ్మల్ని నేను చూశాను అది మీరు గమనించలేదు వెంటనే నాకు మా ఆవిడమీద నిజంగా మీ రన్నట్టుగా గట్టి అనుమానం కలిగింది అంచాత మీరు ఏమి మాట్లాడుకుంటారో పూర్తిగా విని మరీ మిమ్మల్ని దడిసేసి పట్టుకుని చేయవలసిందేదో చేసెయ్యాలని కాలి జోళ్లు అరుగుక్రిందనే విడచి పైట్టి, మెల్లగా అరుగుమీదికి ప్రాకాను మీరు చెప్పిన దంతా విన్నాను అదంతా ఎంత అద్భుతంగా వుంది! నిజంగా చాల స్వాభావికమైన మీ కల్పనకు, అద్భుత పటాటాటుర్యానికి నే నచ్చెరవు చెందని నిముసము లేదు అందులో మీ గుండె నిబ్బరానికి మరీ వింత కలిగింది ఇంత ధైర్యం ఎవ్వరికుంటుంది! ఆ పైన మీ ఉన్నతాశయాలు విసేసరికి ఒళ్లు గగుర్పొడిచింది ఛీ! వెధవ ఉద్యోగాలు లాంటివి జేశాన్ని బాగు చెయ్యటానికి ఆవెందుకు పనికివస్తాయి? అప్పుడే మీతో చేయి చేయి కలపాలని ఊహ పొడచూపింది 'ఇంతకీ ఇది సెరవేరతుందో లేదో!' అని అనుకుంటూ మీ మాటలు వింటూ ఉండగా, 'ఎవరైనా వస్తారని ఎదురు చూస్తూన్నారేమో, అలా వచ్చినా నేను తప్పించుకోగలను,' అన్న మీ మాటలు విన్నాను మీరప్పుడు ఏవిధంగా మాట్లాడుతారో చూడాలని కుతూహలం కలిగింది అందుకోసం మరీ లాంచెంసేపు కనిపెట్టుకుని కూర్చున్నా, ఈ బంగారంలో పొదగబడిఉన్న అద్భుత శక్తిని అంత చక్కగా మీరు వినియోగించినా వటి తేళ్ళంలా, మాటాడుతూ లేకపోయినా మా ఆవిడ ఇక మీకు తన మైవస్తువులను త్యాగం చెయ్యలేదనే ఉద్దేశ్యం గట్టిపడి, గట్టిగా తలుపుతట్టాను, వెంటనే మీరు తలుపు తెరుస్తూ ఉపన్యసించిన విషయాలకు ఆ వాగ్ధాటికి ఇంతకథ తెలిసిన నేను ఎంత సంతోషించి ఉంటానో మీరు గ్రహించియే ఉంటారు అయినా అప్పుడు మా ఆవిడ ధైర్యం పరీక్ష చేయాలనే కుతూహలం కలిగి సరోజిని అలాంటిది కాదు నేను నమ్మను అని ఆమెకు ధైర్యం ఎక్కించి చూశాను నిజం తేల్చుకోకుండా మిమ్మల్ని విడచిపెట్టను అని, ఆమెను తప్పక తుమిస్తానని ఎంత పురెక్కించిచూసినా ఆమె మాటాడనే లేకపోయింది ఆమె ధైర్య అంత ఇదిగా తగలబడింది చివరికి క్రిందబడింది అదే సమయములో మీరు వెళ్ళిపోతారేమో అని మిమ్మల్ని పిలిచాను మా ఆవిడేసుండె నిబ్బరం ఇక తెలిసి పోయింది ఈ కాస్సేపటిలోను, తలుపుఛాటునుంచి విని, మీవిద్య నేర్చుకుని, మా ఆవిడను పరీక్ష చేసుకున్న ఈ మీ ఏకల వ్యశిష్యుణ్ణి తుమిక్షుండి అలా ఆమె ధైర్యాన్ని పరీక్షచేసి మీతో ఇక అనుమానము లేకుండా చేసుకున్నాను అని అన్నందుకుకూడ నన్ను తుమించండి ఆ విధంగా అనకపోతే ఇదంతా చెప్పటానికి ఆస్కారంలేదు మీరు నాయందు పరిపూర్ణ కటాక్షముంచినన్ను మీ శిష్యునిగా మాత్రం చేసుకోవాలని ప్రార్థిస్తూయున్నాను నాదేశం కోసం నన్నుకూడా పాటుపడనివ్వండి నేనుకూడ అందుకు ప్రాణాలు అర్పించ సిద్ధంగా ఉన్నాను ఇదిగో ఇప్పుడే నా ఉద్యోగానికి రాజీనామా జాబులు చేస్తున్నాను, మనంచేసేది మొట్టమొదట ప్రజలు హర్షించకపోవచ్చు కాని చివరికి దాని అనంతమైన సద్భలితాలను కాంచి తప్పక ఆశ్చర్యపడకపోరే ఇక మీ రీ వస్తువులను స్వీకరించాలి' అంటూ భార్య మెడలోని నగలనుతీసి ఆతని చేతులో పెట్టేసరికి, ఆతను 'నిజంగా మీవంటివారు దేశానికి కావాలండి మీరు తప్పక పాయంకాలము మనవాళ్ళంతా సమావేశమయ్యే స్వతంత్రాభవనంలో హాజరు కావాలని కోరుతున్నా ఇవ్వాళ జాతీయ నాయకుల ఆనందంగావుంది మీవంటి ఉదార స్వభావులు నాకెక్కడా కనపించలేదు మీవలె పరిస్థితులను అవగాహన చేసుకోగల్గినవారూ కనిపించలేదు అని ఆతనంటూవుంటే జగన్నాథరావు ఎంత మూటన్నారు మిమ్మల్ని నేనింకా ఎక్కడ కలుసుకోవలసి ఉంటుంటో అడగాలని అనుకుంటూవుంటే, నా మీదఉన్న ఆ వాత్సల్యమైన ప్రేమచే మీరే, అడుగకుండానే చెప్పి ఎంతో ఉదారతను ప్రదర్శించారు నేను తప్పక అక్కడకు హాజరౌతాను అని అంటూ అతన్ని సమ్మంలోనికి పాగనంపేటప్పటికి ఎర్రటోపీలు కత్తులున్న తుపాకీలు ఆతని కెదురయ్యాయి ఆతని మొగములోని రక్తమూ నీరైపోయినది పోలీసులవెంటనేవచ్చి ఆతన్ని అరెస్టుచేశారు వెనువెంటనే ఆతను ఏమిటిది అన్నాడు మీరు దొంగతనం చేశారని పోలీసులు వినయముట్టి పడేట్టుగా, ఆతనికి ఆతని జేబులోని వస్తువులను చూపారు అప్పుడే జగన్నాథరావు అయ్యా మీకాక్కటి ఇందాక చెప్పడం మరచిపోయాను పింట్టకుదట మిమ్మల్ని చూడాగానే ఈ మెట్లెక్కి చూచాయగా తెలుసుకున్న నేను ఈ ప్రక్కయింటిలో మన్న ఫోనులోమాట్లాడి ఈ పోలీసులను కూడ రప్పించాను మిమ్మల్ని కక్కళ్ళనే పట్టుకుంటే లాభంలేదు మీ బృందాన్ని కూడ పట్టుకోవాలని ఈఎత్తువేశాం తుమించండి ఈ విషయం చెప్పడం మరచిపోయాను అనేసరికి ఎంతపనిచేశారు. ఎట్టి ఉన్నతాశయాలను నాశనం చేశారు నిజంగా మీవంటిదేశద్రోహి ఉండబోడు అభ్యుదయ శక్తుల్ని అరికట్టచూస్తున్న మీరు ఈ ప్రపంచకంలో ఉండి దేనికి? నీళ్ల దృష్టిలేని మిమ్మల్ని గుర్తించి ఎంత విచారించాలో తోచడంలేదు మీ దృష్టికి మా ఊహల్ జ్ఞాత్యం అందినా అందకపోయినా ఈమాటమాత్రం జ్ఞాపకం ఉంచుకోండి ఏ ఉన్నతాశయాలతో ఈ ఉద్యమం సాగిస్తున్నామో, ఆ ఉన్నతాశయాలకోసం ఇవ్వాళ జైలుపాలయినా మాతోపాటు అవి నిర్బంధించబడే ఉంటాయని మాత్రం ఊహించకండి జైలులోంచి ఎల్లాగైన అవి బయటికి పడి వాటిపని చవి సాధించుకోవాలని అతను తన హృదయాశేదవను వెల్లిగక్కుతూవుంటే, జగన్నాథరావు 'చింతచచ్చినా పులుపు చావదు' అని సరోజినివైపు, చూచాడు

న్యూ గ్రేట్ ఇన్సూరెన్స్ కంపెనీ అఫ్ ఇండియా లిమిటెడ్
45 47 అపోలో స్ట్రీట్ ఫోర్టు, బొంబాయి
(ఇందులో సంస్థ తన పెంబర్షిపుకి పాల్పడలేదు)
అధికారము పొందిన మూలధనము రు. 2,50,00,000
చందావెయ్యబడి జారి చెయబడిన
మూలధనం రు 12,00,000
చెల్లించబడిన మూలధనం రు. 32,50,000
జీవితము-ప్రమాదము
అగ్నిప్రమాదము-
సముద్రయానము
బ్రాంచి
121-వ, ఆర్మీనియన్ వీధి
మదరాసు

Sparkling Teeth & Healthy Gums

నీంటూత్ పేస్టును యోగించి తళతళమెరసే పళ్లను ఆరోగ్యవంతము దృఢమునగు చిగుళ్లను కలిగి వుండండి ఆధునికమైన అరోగ్యవర్ధతులపై శాస్త్రీయముగా తయారుచేసిన ఆదర్శమైన దంతధావన ప్రక్రియ పేపుల్లయొక్క క్రిమిసంహారక గుణములు దుర్వాసన పోగొట్టు గుణములు కలిగినది

A Calcutta Chemical Product

JASMINE SOAP
Jasmine
మల్లెపూల టాయిలెట్ సబ్బు
సుందరమైన చర్మమునకు
దీర్ఘకాలం మనోల్లాసమునకు
మీరు చేతులు ముఖం కడుక్కున్నా మామూలు నిత్య స్నానం చేసినా బోస్‌ఫా మల్లెపూల సబ్బు వాడండి పుష్కలముగ్గా వచ్చుదాని నురుగు మీచర్మమును మృదులపరిచి అందముగా నుంచును దాని మధురమైన తావి దినంతయు మీకు హాయికలిగించును
ఈ రోజే ఒక బిళ్ల కొనండి
బొంబే సోప్ ఫ్యాక్టరీ, బొంబాయి.
(స్థాపితము 1904)
ఏజంట్లు: జైహింద్ ఏజెన్సీస్
2/9 బందరువీధి జి టి మద్రాసు
NAS 446
ఏజంట్లు జైహింద్ ఏజన్సీస్, 2/9, బందరు వీధి, జి టి మద్రాసు



రంధి సోమరాజు